6 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

పట్టుబడ్డ నిందితులతో పోలీసులు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 14: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యా రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు సీసీసీ నస్పూర్‌లో పట్టుకున్నారు. మంచిర్యాల నుంచి చెన్నూర్ వైపు ఆటోలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా శనివారం టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ లచ్చన్న, పోలీస్ సిబ్బంది సీసీసీ కార్నర్ వద్ద పట్టుకున్నారు. బియ్యాన్ని తరలిస్తున్న మంచిర్యాల ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన వాన రాసి అశోక్‌ను అదుపులోకి తీసుకుని, ఆటోలో తరలిస్తున్న 6 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బియ్యం విలువ సుమారు రూ.18వేల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం సీసీసీ నస్పూర్ ఎస్ఐకి అప్పగించారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

నిందితులను చూపిస్తున్న సీఐ అష్జలుద్దీన్

బెల్లంపల్లి, డిసెంబర్ 14 : రైల్వేస్టేషన్ ఏరియాలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శనివారం అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి రూరల్ సీఐ అష్జలుద్దీన్ తెలిపారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎస్ఐ మహేందర్‌తో కలిసి మాట్లాడారు. ముందస్తు సమాచారం మేరకు రైల్వేస్టేషన్ ఏరియాలో పోలీసులు తనిఖీలు చేపట్టగా మహారాష్ట్ర నుంచి గంజాయి కొని స్టేషన్‌లో దిగిన పెద్దనపల్లికి చెందిన ఎండీ. జావిద్, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన ఎండీ. సల్మాన్‌ను పట్టుకున్నారు. వారి వద్ద 80 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కవ్వాల్ ఫారెస్ట్‌లో జడ్జి పర్యటన

కవ్వాల్‌లో అడిషనల్ చీఫ్ సిటీ సివిల్‌కోర్టు జడ్జి వెంకటేశ్వర్‌రావు

జన్నారం, డిసెంబర్ 14 : కవ్వాల్ టైగర్ రిజర్వుడు అడవుల్లో సఫారీలో హైదరాబాద్‌కు చెందిన అడిషనల్ చీఫ్ సిటీ సివిల్ కోర్టు జడ్జి వెంకటేశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. జన్నారం రేంజ్‌లో గేట్ నంబర్-1 నుంచి సఫారీలో అడవులోకి వెళ్లి గోండుగూడ బేస్‌క్యాంప్, అక్కడి నుంచి బైసన్ కుంట ప్రాంతం, గడ్డిక్షేత్రాలను సందర్శించారు. కవ్వాల్ అడవితో పాటు వన్యప్రాణులు, పక్షులు ఆకట్టుకునే విధంగా ఉన్నాయన్నారు. ఆయన వెంట బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ ఉన్నారు.

డీహెచ్‌పీఎస్ మహాసభలను జయప్రదం చేయండి

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

తాండూర్, డిసెంబర్ 14 : 2025 జనవరి 5,6,7 తేదీల్లో హైదరాబాద్ నగరంలో జరిగే అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం (డీహెచ్‌పీఎస్) 2వ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు దాగాం మల్లేశ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డీఆర్ శ్రీధర్, దేవి పోశన్న, స్థానిక నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని తాండూర్ ప్రెస్ క్లబ్‌లో సీపీఐ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్ అధ్యక్షతన వారు కరపత్రాలు విడుదల చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ సరళీకరణ ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేయడం మూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా దళితుల అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 1,000మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ, నాయకులు బొంతల లక్ష్మీనారాయణ, మొగిలి లక్ష్మణ్, లింగాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనలో కాంగ్రెస్‌పై అసంతృప్తి : బీజేపీ

బెల్లంపల్లి, డిసెంబర్ 14 : కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ప్రజల్లో పూర్తిగా అసంతృప్తి పెరిగిపోయిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ఆరోపించారు. శనివారం స్థానిక కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ సంస్థాగత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి, శ్రీదేవి, రజనీష్ జైన్, కృష్ణమూర్తి, చిలుముల కృష్ణదేవరాయలు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

మాట్లాడుతున్న కొలవార్ నాయకులు

కోటపల్లి, డిసెంబర్ 14 : కోలాం సంఘం నాయకులు కొలవార్ తెగపై చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని కొలవార్ సేవాసంఘం కోటపల్లి మండల అధ్యక్షుడు ఆత్రం మధూకర్ అన్నారు. కోటపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొలావర్ తెగ రాజ్యాంగం రూపొందించినప్పటి నుంచే ఎస్టీ జాబితాలో కొనసాగుతుందన్నారు. 2002 సంవత్సరంలో కేంద్రం ప్రభుత్వం తమ తెగను మన్నెవార్లకు బదులుగా కొలావర్ అని నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బండి రమేశ్, కొలవార్ సేవాసంఘం మండల ఉపాధ్యక్షుడు ఈగం లచ్చయ్య, నాయకులు కొమిరెళ్ళి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షకు బందోబస్తు

మాట్లాడుతున్న సీఐ శశిధర్ రెడ్డి

మందమర్రి, డిసెంబర్ 14: నేడు, రేపు జరగబోయే గ్రూప్-2 పరీక్ష కోసం పోలీస్ బందోబస్తుకు సంబంధించిన విధి విధానాలను మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.శశిధర్ రెడ్డి సర్కిల్‌లోని పోలీస్ సిబ్బందికి వివరించారు. శనివారం మందమర్రి పోలీస్‌స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పరీక్షా కేంద్రాల వద్ద ఈ నెల 15న ఉదయం 6నుంచి 16వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారానికి అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ దుకాణాలు మూసి ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రాజశేఖర్, రమేశ్, ప్రసాద్,గంగారాం, అడిషనల్ ఎస్ఐ శీను పాల్గొన్నారు.

దవాఖానను వర్చువల్‌గా పరిశీలించిన ఢిల్లీ బృందం

ఎన్యూఏఎస్ సిబ్బందికి ఆనలైన్ ద్వారా దవాఖానను చూపిస్తున్న సిబ్బంది

మందమర్రి రూరల్,డిసెంబరు14: మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లోని పల్లె దవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ని నేషనల్ క్వాలిటీ అక్యురెన్స్ స్టాండర్డ్(ఎన్యూఏఎస్) వర్చువల్ గా ఢిల్లీ టీం ఆన్లైన్ ద్వారా ఫోన్ లో వీక్షించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ క్వాలిటీ అస్యూరెన్స్ మేనేజర్ డాక్టర్ టీ సాగర్ మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సేవలను బిల్డింగ్ కెపాసిటీ వసతులు వంటి వాటిని సెంట్రల్ టీం వర్చువల్ ద్వారా అసెస్మెంట్ పరిశీలిస్తుందని వారు పేర్కొన్నారు.పట్టణంలోని దీపక్ నగర్ వెల్నెస్ సెంటర్ కు జాతీయస్థాయి సర్టిఫికెట్ వచ్చే అవకాశాలున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్, డాక్టర్ భవాని, డాక్టర్లు దవాఖాన సిబ్బంది తదితరులున్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

• లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్ల షరీఫ్

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి అసదుల్లా షరీఫ్

లక్షెట్టిపేట, డిసెంబర్ 14 : రాజీ మార్గమే రాజమార్గమని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ క్షణికావేశంలో ఒకరిపై ఒకరు వేసుకున్న కేసులను కక్షిదారులు రాజీ కుదుర్చుకుంటే వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని ఇక్కడ పరిష్కరించబడిన కేసులను మళ్లీ అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉండదన్నారు. కోర్టు సమయం వృథా చేయకుండా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లక్షెట్టిపేట. దండేపల్లి, జన్నారం, హాజీపూర్ మండలాల్లోని పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు పెట్టుకున్న పలు కేసులు కక్షిదారులు రాజీ పడడంతో వాటిని పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ నరేందర్, ఎస్ఐ సతీశ్, జన్నారం ఎస్ఐ రాజవర్ధన్, దండేపల్లి ఎస్ఐ ఉదయ్‌కిరణ్, హాజీపూర్ ఎస్ఐ సురేశ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు అక్కల శ్రీధర్, రాజేశ్వర్‌రావు, భూంరెడ్డి, కారుకూరి సురేందర్, గోవిందరావు, నళినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 2964 కేసులు పరిష్కారం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 14: జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి ఎంవీ రమేశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి యువరాజ, జూనియర్ సివిల్ జడ్జి అనంత లక్ష్మితో కలిసి జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఇందులో 2964 కేసులను పరిష్కరించి వీటి ద్వారా మొత్తం జరిమానా రూపంలో 19,26,560 నగదు వచ్చినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి కలెక్టర్‌కు ఆహ్వానం

ఆసిఫాబాద్ టౌన్, డిసెంబర్ 14:జిల్లా కేంద్రంలోని కలెక్టర్, ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస రావును ఎమ్మెల్యే కోవ లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి తన కుమారుడు కోవ సాయినాథ్ వివాహానికి రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ నెల 22 న హైదారాబాద్ లో జరగనున్న తన కుమారుడి వివాహ వేడుకకు హాజరు కావాలని కోరారు.

మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

మండలంలోని బూరుగూడ సమీపంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన మైసమ్మ ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

పట్టుదలతో చదవాలి

జన్నారం, డిసెంబర్ 14 :విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతీలాల్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో నిర్వహించిన కామన్‌డైట్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫర్ ఆఫీసర్ వినోద్‌కుమార్, ఎంఈవో నడిమెట్ల విజయ్‌కుమార్, వార్డెన్ రమేశ్, కవ్వాల్ హాస్టల్ తండాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, మండల కేంద్రంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, తపాల్‌పూర్ లోని ఎస్సీహాస్టల్‌లో ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, డీటీ రామ్మోహన్ కామన్ డైట్ ప్రారంభించారు.

కామన్ డైట్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్లు మోతీలాల్ నాయక్, దీపక్ తివారీ

నాణ్యమైన ఆహారం అందించాలి -అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

వాంకిడి, డిసెంబర్ 14:ప్రభుత్వం మెస్ చార్జీల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శనివారం వాంకిడి మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా పెంచిన డైట్ చార్జీలు, కాస్మోటిక్, చార్జీల పట్టికను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థినులున్నారు.

గురుకులాన్ని సందర్శించిన డీఎఫ్‌వో

జైపూర్, డిసెంబర్ 14: మండలకేంద్రంలో గల గురుకుల పాఠశాలను మంచిర్యాల డీఎఫ్‌వో ఆశిశ్‌సింగ్ శనివారం అధికారులతో కలిసి సందర్శించారు. గురుకులంలో 'న్యూ కామన్ డైట్ మెను' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు రెంజ్ అధికారి రత్నాకర్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో బాపురావు, ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కమలాకర్, తదితరులున్నారు.

ఎస్సెస్సీలో జిల్లా వాసులకు ఉద్యోగాలు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 14: ఇటీవల స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్సెస్సీ) నిర్వహించిన పలు పరీక్షల్లో స్థానిక పటేల్ కాలనీకి చెందిన తమ విద్యార్థులు 13 మంది ఉద్యోగాలు సాధించినట్లు కేజీఏ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగం పొందిన ముక్కెర రజిత, నక్క అనిల్ కుమార్, హేమంత్, భరత్ కుమార్, సాయితేజ, రజనీకాంత్, తిరుమలవాస్, నిరీక్షణ, మీనాక్షి, రేణుక, జ్యోతి, సంధ్య, కల్పనను విజేతలను ఎస్ఐ సుగుణాకర్ శనివారం అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

లక్షెట్టిపేట, డిసెంబర్ 14 : లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇటిక్యాలకు చెందిన చుంచు లింగయ్య(60) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తన ఎక్సెల్ వాహనంపై లక్షెట్టిపేట మార్కెట్‌కు వస్తుండగా మంచిర్యాల వైపు నుంచి లక్షెట్టిపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలతో అక్కడిక్కడే చనిపోయినట్లు తెలిపారు. మృతదేహాన్ని లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానలకు తరలించి ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఘనంగా గ్రీన్ డే వేడుకలు

మొక్కలను పట్టుకుని ప్లకార్డుతో చెట్ల ప్రాధాన్యతను తెలియజేస్తున్న చిన్నారులు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 14: సీసీసీ నస్పూర్ విద్యానగర్‌లోని కృష్ణవేణి పాఠశాలలో గ్రీన్ డే, వెజిటేబుల్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బత్తిని దేవన్న పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతలో భాగంగా చెట్లను కాపాడుకుంటే అవి తమకు రక్షణగా నిలుస్తాయన్నారు. వివిధ రకాల కూరగాయల ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే అనేక రకాల ప్రోటీన్స్ ఇచ్చే కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. దీంతో తమకు జ్ఞాపక శక్తి పెరుగుతుందని, బీపీ, షుగర్ కంట్రోల్‌లో ఉంచుతుందన్నారు. వీటిలో పోషకాహారాలు పుష్కలంగా లభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోడు భూములు సింగరేణికి అప్పగించే కుట్ర

చెన్నూర్, డిసెంబర్ 14: కోటపల్లి మండలంలోని కావరి కొత్తపల్లి గ్రామంలో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములను ప్రభుత్వం సింగరేణి సంస్థకు అప్పగించే కుట్ర జరుగుతుందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్ అన్నారు. చెన్నూర్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ పోడు భూములను సింగరేణి సంస్థకు అప్పగించే ప్రయత్నాన్ని ప్రభుత్వం వెంటనే మానుకోవాలని తెలిపారు. కాసిపేట గ్రామంలోని తిమ్మాపూర్‌లో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో మినరల్ డెవలప్‌మెంట్ వారు ఫ్లెక్సీలు పెట్టి ఆభూములను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆదివాసీలపై ఉన్నత వర్గాల వారు చేసే భౌతిక దాడులను అరికట్టాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఆదివాసీ భవనానికి భూమి కేటాయించి నిర్మించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కుమ్రం భీం విగ్రహాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బండి రమేశ్, వెంకటేశ్, మాంతయ్య, జైలు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమాలకు 'ఓరియంట్' చేయూత

సరుకులు అందిస్తున్న ఆర్డీవో హరికృష్ణ, ఓరియంట్ అధికారులు

అమ్మ అనాథ శరణాలయానికి సరుకులు పంపిణీ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

కాసిపేట, డిసెంబర్ 14 : కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ యూనిట్ హెడ్ బాల గిరిధర్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో బెల్లంపల్లిలోని రాంజీ గోండు అనాథ నిలయంలో రూ.2.60 లక్షల విలువైన సంవత్సరానికి సరిపడా భోజన సరుకులు పంపిణీ చేశారు. శనివారం రాంజీగోండు అనాథ నిలయంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ హెచ్ఆర్ ఏజీఎం ఉమాశంకర్, లైజనింగ్ ఆఫీసర్ తిరుపతి, వెల్ఫేర్ అధికారి సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

అమ్మ అనాథాశ్రమానికి రూ.2 లక్షల సరుకులు..

బెల్లంపల్లి, డిసెంబర్ 14 : పట్టణంలోని అనాథ శరణాలయానికి కాసిపేట మండలంలోని ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం రూ. 2 లక్షల విలువైన నిత్యావసర సరుకులను అందజేశారు. 2024-25 సంవత్సరానికి గాను నిత్యావసర సరుకులను కంపెనీ హెడ్ బాల గిరిధర్, సీనియర్ హెచ్ఆర్ ఆనంద్ కులకర్ణి, జీఎం హెచ్ఆర్ ఉమా శంకర్ అందించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అందజేసినట్లు పేర్కొన్నారు. అమ్మ అనాథ శరణాలయం వ్యవస్థాపకులు భాగ్యలక్ష్మి ఓరియంట్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు తిరుపతి, సంతోష్‌రెడ్డి, శరణాలయం బాధ్యులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల విద్యాలయం తనిఖీ

కాగజ్‌నగర్, డిసెంబర్ 14: కాగజ్‌నగర్ మండలంలోని బలగల మైనార్టీ బాలుర గురుకుల విద్యాలయం-2ను కాగజ్‌నగర్ డిప్యూటీ తహసీల్దార్ సరిత శనివారం తనిఖీ చేశారు. స్టోర్ గది, బియ్యం, కూరగాయాలు, వండిన వంటలను పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు తాజా కూరగాయలు, నాణ్యమైన బియ్యంతో భోజనం అందించాలని, మెనూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాగుప్తా ఫిర్దోస్, సిబ్బంది ఉన్నారు.

కోతుల బారి నుంచి కాపాడాలని వినతి

కౌటాల, డిసెంబర్ 14 : సిర్పూర్(టీ) మండల కేంద్రంలో కోతుల బెడద పెరిగిపోయిందని, కోతుల బారి నుంచి ప్రజలను కాపాడాలని మాజీ వార్డు సభ్యుడు ఇఫ్పత్ హుస్సేన్ శనివారం ఎఫ్ఆర్వో ఇక్బాల్ హుస్సేన్‌కు వినతి పత్రం అందజేశారు. కోతుల బెడదతో ఉదయం పూట ఇండ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదని, కూలీ పనులకు వెళ్లే వారిని సైతం భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. అడవుల్లో పండ్ల చెట్లను పెంచి, కోతులను తరలించేలా చూడాలని వినతి పత్రంలో కోరారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రెబ్బెన, డిసెంబర్ 14: రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో కొలువైన శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళి దేవస్థానంలో శనివారం నిర్వహించిన కంటి, దంత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. గోలేటి స్పోర్ట్స్ లయన్స్ క్లబ్, కాగజ్‌నగర్ కీర్తి డెంటల్ దవాఖాన సహకారంతో ఆలయ ప్రధాన అర్చకుడు దేవార వినోద్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ గోలేటి స్పోర్ట్స్ కార్యదర్శి అన్నం రమేశ్ తెలిపారు. అవసరమైన వారికి అద్దాలు అందించడంతో పాటు, ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రౌతు వెంకటేశ్, గోలేటి స్పోర్ట్స్ లయన్స్ క్లబ్ కార్యదర్శి అన్నం రమేశ్, కోశాధికారి మారిన చందర్, ఆలయ అర్చకుడు దేవార వినోద్ స్వామి, సలహాదారులు వంగ మహేందర్‌రెడ్డి, కే. భాస్కర్, జగడం సత్యనారాయణ, దంత వైద్యురాలు కీర్తి, కంటి వైద్య నిపుణులు అంజయ్య, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో నష్టపరిహారం అందజేత

చెక్కు అందిస్తున్న కెరమెరి ఎఫ్ఆర్వో సయ్యద్ మజారొద్దీన్

కెరమెరి, డిసెంబర్ 14: చిరుత దాడిలో మృతి చెందిన లేగ దూడకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అటవీ శాఖ అధికారులు లబ్ధిదారుడికి అందించారు. ఇటీవల మండలంలోని నిషాని గ్రామానికి చెందిన వాడై పితంబర్ దూడ చిరుత దాడిలో మృతి చెందగా కెరమెరి ఎఫ్ఆర్వో శనివారం బాధితునికి రూ.10వేల చెక్కును అందజ